సేవాలాల్ సేన బలోపేతానికి కృషి

- సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవినాయక్

గోలేటిలో రవినాయక్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

రెబ్బెన, ఆగస్టు 10: సేవాలాల్ సేన బలోపేతం కోసం తనవంతుగా కృషి చేస్తానని సేవాలాల్ సేనా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ రవినాయక్ పేర్కొన్నారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలను ఎన్నుకోగా రెబ్బెన మండలం నుంచి పలువురికి పదవులు దక్కడంతో శనివారం సాయంత్రం గోలేటిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోత్ రవినాయక్, రాష్ట్ర కార్యదర్శిగా లావుడ్య మోహన్‌నాయక్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజ్మీరా సురేశ్, మండల యూత్ అధ్యక్షుడిగా ఎం సంజీవ్‌ను ఎన్నుకున్నామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ సేన బలోపేతంపై దృష్టి సారించాలని కోరారు. గ్రామస్తులు ఉన్నారు.

సమస్యపై మంత్రికి వినతి

కాగజ్‌నగర్, ఆగస్టు 10 : కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి సీతక్కకు కాగజ్‌నగర్ పాలకవర్గ సభ్యులు వినతిపత్రం అందించారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కార్మికులు రెండు వారాలుగా విధులు బహిష్కరించి, సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఈఎస్ఐ, పీఫ్ సంస్థలకు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు స్పందించిన మంత్రి సీతక్క, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగీర్, నాయకులు మహేబూబ్, ప్రసాద్, వసీం తదితరులు పాల్గొన్నారు.

భీం, తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

కాసిపేట, ఆగస్టు 10 : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలం కొండాపూర్‌యాపలో శనివారం కుమ్రం భీం విగ్రహానికి బీజేపీ మండలాధ్యక్షుడు సూరం సంపత్‌కుమార్ అధ్యక్షతన యువమోర్చా అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి ప్రసన్న, బాలరాజ్, మండల ఉపాధ్యక్షుడు కిరణ్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు వినయ్, బీజేవైఎం నాయకులు చొప్పదండి విష్ణు వర్ధన్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు వీ శ్రీనివాస్, మురళి, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, అంజి, నాయకులు శ్యామ్ పాల్గొన్నారు.

మంచిర్యాల (ఏసీసీ), ఆగస్టు 10 : మంచిర్యాల బైపాస్ రోడ్డులోని తెలంగాణ తల్లి విగ్రహాన్ని బీజేపీ నాయకులు పాలు, నీళ్లతో శుద్ధి చేశారు. బీజేపీ జిల్లా నాయకుడు వేరబెల్లి రఘునాథ్ రావు ఆదేశాల మేరకు మెట్టుపల్లి జయ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయవాది కర్రె లచ్చన్న, రెడ్డి మల్ల అశోక్, బూత్ అధ్యక్షుడు గూండ రాజాబాబు, ఉడ్నాల రవీందర్, అర కొండ శ్రీనివాస్, వైద్య శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షుడు తజీమ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

కాసిపేట, ఆగస్టు 10 : కాసిపేట స్టేషన్ పరిధిలోని పెద్దనపల్లికి చెందిన వివాహిత ముక్కెర రోషిణి(24) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముక్కెర రోషిణికి వెంకటేష్‌తో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య గొడవలు కావడంతో పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగాయి. గురువారం నుంచి రోషిణికి జ్వరం రాగా, భర్త శుక్రవారం బెల్లంపల్లిలోని సింగరేణి ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడ ఫిట్స్ రావడంతో మెరుగైన వైద్యం కోసం రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా దవాకానకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. కాగా, తన బిడ్డ మృతిపై అనుమానం ఉన్నదని రోషిణి తండ్రి పిట్టల తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఆగస్టు 10 : ఆసిఫాబాద్ జిల్లాల్లో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు జిల్లా ఉన్నత విద్య విషయంలో చాలా వెనుకబడి ఉందని తెలిపారు. జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆ సంఘం నాయకులు ప్రదీప్, కార్తిక్, సందీప్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఆగస్టు 10: యూటీఎఫ్(యూనైటెడ్ టీచర్స్ ఫేడరేషన్) ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ భవనం వద్ద స్వర్ణోత్సవాలను నిర్వహించారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందురావ్ యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. 1974 నుంచి ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూ విద్యారంగ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు హేమంత్ పిండే కోశాధికారి తంగడపల్లి రమేశ్, సభ్యులు కంపెల్లి ఊశన్న, కోట తిరుపతి, రాపర్తి నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కోటపల్లి, ఆగస్టు 10 : కోటపల్లి మండం పారుపల్లి అటవీ ప్రాంతంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. పారుపల్లి అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందగా, ఎస్ఐ రాజేందర్ తమ పోలీస్ సిబ్బంది సాధారణ పౌరుల్లా వెళ్లి, దాడులు నిర్వహించారు. చెన్నూర్ మండలం నాగంపూర్ గ్రామానికి చెందిన అన్నాల తిరుపతి, దుగ్నెపల్లి గ్రామానికి చెందిన వేమునూరి నారాయణ రెడ్డి, చెన్నూర్‌కు చెందిన మద్దెల ప్రశాంత్, బీ సత్యనారాయణ పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే చెన్నూర్‌లోని బెస్తవాడకు చెందిన అంబటి శంకర్, రమేశ్ రెడ్డి, సమ్మయ్య, డోంగ్రీ బాపు పరారీలో ఉన్నట్లు వివరించారు. వీరి నుంచి రూ.1,34,750తో పాటు, మూడు సెల్‌ఫోన్లను సీజ్ చేశామని తెలిపారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బెల్లంపల్లిలో ఏడుగురి అరెస్ట్..

బెల్లంపల్లి, ఆగస్టు 10 : పట్టణంలోని అశోక్‌నగర్‌లో పేకాట ఆడుతున్న ఏడుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ. 19,500, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అశోక్‌నగర్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి, తడక రవి, పిల్లి రాజు, ఎండీ యాకూబ్, పిట్టల సంపత్, నార్ల శ్రీనివాస్, పసుల వెంకటస్వామి, మంద కృష్ణను పట్టుకున్నట్లు పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

కెరమెరి, ఆగస్టు 10: ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొర్ల వెంకటేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీతో పాటు ఇతర పోటీ పరీక్షల నియామకాలు ఎస్సీ వర్గీకరణ, ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని, వర్గీకరణ తీర్పుపై ఈ నెల 13న విజయోత్సవ ర్యాలీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వడ్లూరి సాగర్, ఆదర్శ్, కల్యాణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాసం పూజలు

రెబ్బెన, ఆగస్టు 10 : రెబ్బెన మండలం గోలేటిటౌన్‌షిప్‌లో శ్రీ కోదండ రామాలయం సముదాయంలో గల శివాలయంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు సంతోష్‌శర్మ పేర్కొన్నారు. ఎంతో పవిత్రమాసమైన శ్రావణంలో భక్తుల పేర్లపై అర్చన అభిషేకం చేయనున్నట్లు తెలిపారు.

కోటపల్లి : పారుపల్లి–లింగన్నపేట మధ్య బ్రిడ్జిపైన బురదలో కూరుకుపోయిన వాహనాలు

చింతలమానేపల్లి : వాగును తలపిస్తున్న గూడెం వెళ్లే ప్రధాన రహదారి

కౌటాల మండల కేంద్రంలోని పాత క్వార్టర్స్ వద్ద ప్రధాన రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు

రోడ్లన్నీ చిత్తడిచిత్తడి

- అడుగుకో గుంత.. నిండా బురద
- పల్లె, పట్టణ దారులు అస్తవ్యస్తం
- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులకు నిత్య నరకం..

జిల్లాలోని రోడ్లు వర్షాలకు బురదమయమవుతున్నాయి. చిన్నపాటి చినుకులకే చిత్తడవుతున్నాయి అడుగు అడుగుకో గుంత.. వాటి నిండా బురదతో అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తున్నదని భయాందోళన చెందుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **- పెంచికల్‌పేట్/కోటపల్లి/చింతలమానేపల్లి/కౌటాల, ఆగస్టు 10**

- పెంచికల్‌పేట్ మండలంలోని మారుమూల గిరిజన మేరగూడ గ్రామంలో 40 ఇండ్లు, 110 మంది ఓటర్లు, 150 మంది జనాభా ఉన్నది. ఈ ఊరికి వెళ్లేందుకు సరైన రహదారి లేక తీవ్రఅవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రానికి వెళ్లాలంటే బొక్కివాగు ప్రాజెక్టు కాలువ మీదుగా కట్ట పై నుంచి తప్ప వేరే దారిలేదు. వర్షానికి బురదగా మారుతున్నది. మోకాలు లోతు బురదతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాలుజారితే ఇటు కాలువలోనో, అటు ప్రాజెక్టులోనో పడే ప్రమాదమున్నదని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తున్నదని వాపోతున్నారు. అలాగే మండలంలోని ఎల్లూరు పంచాయతీ బీటీ రోడ్డు.. కేజీవీల్స్ ట్రాక్టర్ల రాకపోకలతో పొలం దుక్కిదున్నినట్లుగా మారింది. ప్రజలు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి, సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.
- కోటపల్లి మండలంలోని పది గ్రామాలకు ప్రధాన రహదారి అయిన పారుపల్లి–వెంచపల్లి మార్గం బురదమయంగా మారింది. రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఒర్రెపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టగా, పనులు నత్తనడకన సాగుతున్నాయి. అసంపూర్తిగా ఉండిపోయాయి. బ్రిడికి ఇరువైపులా రోడ్డు నిర్మించకపోవడంతో పూర్తిగా చిత్తడిగా మారింది. బురద పేరుకుపోయి వాహనాలు దిగబడిపోతున్నాయి. నిత్యనరకం చూస్తున్నారు. రెండు నెలల నుంచి ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. 108 అంబులెన్స్ కూడా పారుపల్లి వరకే పరిమితమైంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తమకు శాపంగా మారిందని, రోడ్డు ఉన్నా గ్రామాలకు వాహనాల రాకపోకలు సాగడంలేదని లింగన్నపేట, ఎదుల్లబంధం, సిర్సా, పుల్లగామ, ఆలుగామ, రొయ్యలపల్లి, జనగామ, వెంచపల్లి, సూపాక, శివరాంపల్లి ప్రజలు వాపోతున్నారు.

పెంచికల్‌పేట్ : కేజీ వీల్స్ ట్రాక్టర్స్‌తో గుంతలమయమైన ఎల్లూరు బీటీ రోడ్డు

- చింతలమానేపల్లి మండలం కర్జెల్లి మీదుగా గూడెం వెళ్లే ప్రధాన రహదారి సుమారు 15 కిలోమీటర్లు దట్టమైన అడవి నుంచే వెళ్తుంది. వర్షాలకు వాగును తలపిస్తున్నది. వాహనదారులు, ప్రయాణికులు భయం భయంగా వెళ్లాల్సిన దుస్థితి. ఆసిఫాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గూడెం నుంచి ప్రయాణికులతో ఆసిఫాబాద్ వెళ్తున్న క్రమంలో వీల్ రాడ్డు విరిగి, అదుపుతప్పి రోడ్డు దిగింది. డ్రైవర్ చాకచక్యం గా వ్యవహరించడంతో ప్రమాదం తప్పిం ది. సింగిల్ రోడ్డు కావడంతో ఇటీవల ఓ టిప్పర్ ఈ రోడ్డుపై ఆగడంతో 9 గంటల పాటు వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. గూడెం, దిం దా, కోయపెల్లి, చిత్తం, శివపెల్లి, కేతిని గ్రా మాల ప్రజలు చింతలమానేపల్లి మం డల కేంద్రానికి రావాలంటే ఈ రోడ్డే ఆధారం. అత్యవసర మైతే ప్రాణాలు కోల్పోవాల్సిందేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- కౌటాల మండల కేంద్రంలోని పాత క్వార్టర్స్, రామాలయం, మొగడ్ధగడ్ చౌరస్తా వరకు గుంతలమయంగా మారింది. కాలినడకన వెళ్లే పరిస్థితి కూడా లేకుండా పోయింది. మండల కేంద్రంలోనే ఈ దుస్థితి ఉంటే గ్రామాలకు వెళ్లే రోడ్ల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. కుంబారి గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా బురదమయమైంది. అత్యవసర సమయంలో కూడాబయటకు వెళ్లలేని దుస్థితి. తలోడి గ్రామ పంచాయతీలో రోడ్లు ఎక్కడ చూసినా వర్షపు నీరు చేరి నీటి కుంటలను తలపిస్తున్నాయి. ప్రధాన రోడ్డు నుంచి బీసీ వాడకు వెళ్లే రోడ్డు, ప్రాథమిక పాఠశాల సమీపంలోని ప్రధాన రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది. అయినా ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు చూసిచూడనట్లు వ్యవహరించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

పెంచికల్‌పేట్ : మేరగూడ గ్రామానికి వెళ్లే రోడ్డు

రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 10 : రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయాల్లో ఎదుటివారి ప్రాణాలు కాపాడవచ్చని మంచిర్యాల కలెక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం దవాకానలో రెడ్‌క్రాస్ సొసైటీ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్‌తో కలిసి హాజరయ్యారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంచిర్యాల శాఖ రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత మంది ప్రాణాలు కాపాడుతూ, ప్రజా సంక్షేమంలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ శిబిరంలో దవాఖాన, రెవెన్యూ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకమని అభినందించారు. ఈ శిబిరం ద్వారా 191 యూనిట్ల రక్తాన్ని సేకరించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్

15న మెగా రక్తదాన శిబిరం

తాండూర్, ఆగస్టు 10 : కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం తాండూర్ మండల కేంద్రంలోని సురభి ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 15వ తేదీన మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ శనివారం తెలిపారు. మండలంలోని 18 నుంచి 60 ఏళ్ల నిండిన వారు ఎవరైనా రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. రక్తదానం చేసేవారు తమ పేర్లను తహసీల్ కార్యాలయంలో గిర్దవార్లు మురళి 75694 50623, అంజన్‌కుమార్ 80999 56007 వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు



తాండూర్ : సబ్‌స్టేషన్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న డీఈ రాజన్న, అధికారులు

తాండూర్ ఆగస్టు 10 : వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు, విద్యుత్ శాఖను అవినీతి రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు డీఈ బీ రాజన్న తెలిపారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్, విద్యుత్ శాఖ కార్యాలయంలో శనివారం బెల్లంపల్లి ఏడీఈ కే శ్రీనివాస్, తాండూర్ ఏఈ బీ ప్రభాకర్‌తో కలిసి 'లంచం ఇవ్వకండి.. మాకు సమాచారం ఇవ్వండి'.. 'లంచం ఇవ్వడం, తీసుకోవడం చట్టరీత్యా నేరం' అనే వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. విద్యుత్ శాఖ పనుల విషయం లో అధికారులు, ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే నేరుగా టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా 92810 33233కు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయాలని తెలిపారు. మంచి వాణిజ్య పద్ధతులు, మంచి వ్యాపారనీతిని అనుసరించి వాటాదారులందరికీ సహేతుకమైన రాబడి అందించడంలో టీజీఎన్పీడీసీఎల్ తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ కుమార్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఆగస్టు 10 : బెల్లంపల్లి విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో 'లంచం ఇవ్వకండి.. మాకు సమాచారం ఇవ్వండి'.. 'లంచం ఇవ్వడం, తీసుకోవడం చట్టరీత్యా నేరం' అనే వాల్‌పోస్టర్లను డీఈ బీ రాజన్న విడుదల చేశారు. అవినీతి రహిత వ్యవస్థ ఏర్పాటుకు విద్యుత్ సంస్థ నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ కే శ్రీనివాస్, రూరల్ ఏడీఈ రామ్ చంద్ర, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అడవిలో చెట్ల నరికివేత

చెట్లకు గాట్లుపెట్టిన మల్యాల గ్రామస్తులు

జన్నారం, ఆగస్టు 10 : తాళ్లపేట రేంజ్ మహ్మదాబాద్ బీట్‌లో పలువురు చెట్లను నిరికివేయడంతో పాటు కొన్ని చెట్లకు గాట్లు పెట్టారు. ఈ విషమై రేంజ్ ఆఫీసర్ సుష్మారావును వివరణ కోరగా, మల్యాల గ్రామానికి చెందిన కొందరు తమను సంప్రదించారని, విద్యుత్ తీగలకు అంతరాయం కలుగకుండా కొమ్మలు తొలగించాలని చెప్పామని తెలిపారు. కానీ, వారు చెట్లను నరకడంతో పాటు, కొన్ని చెట్లకు గాట్లు పెట్టారని వివరించారు. దీంతో ఐదుగురిపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, విచారణ చేస్తునానమని తెలిపారు.

జైనూర్ సీఐగా రమేశ్

జైనూర్ ఆగస్టు 10 : నూతనంగా జైనూర్ సీఐ ఈ రమేశ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆంజయ్య ఇటీవల బదిలీపై సిద్ధిపేటకు బదిలీపై వెళ్లగా, నూతనంగా జైనూర్ సీఐ ఈ రమేశ్ బాధ్యతలు చేపట్టారు. శాంతిభద్రతల దృష్ట్యా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అనంతరం పలువురు పోలీసు సిబ్బంది ఆయనను అభినందించారు.

శివశంకర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

హాజీపూర్, ఆగస్టు 10 : మున్నూరు కాపు జాతిపిత, మాజీ కేంద్రమంత్రి, గవర్నర్ జస్టిస్ పుంజాల శివశంకర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మున్నూరుకాపు ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇత్యాల కిషన్ అన్నారు. జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్వంలో శనివారం పుంజాల శివశంకర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి, మంచిర్యాల జిల్లా గౌరవాధ్యక్షుడు గొంగళ్ల శంకర్ పటేల్, శ్రీపతి సురేశ్ పటేల్, బొడ్డు శ్రావణ్ పటేల్, ఆకుల లక్ష్మీనారాయణ పటేల్, బుచ్చన్న పటేల్, సందీప్ పటేల్, గోపి పటేల్, సాహితీ పటేల్, కడుదుల శ్రీనివాస్ పటేల్, కుమార్ పటేల్, సదయ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఆగస్టు 10 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం వద్ద ఆ సంఘం నాయకులు శివశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు గడ్డల సురేశ్, మణిగొండ వెంకటేశ్, అడప సతీశ్, పోలంపల్లి గణపతి, గాజుల జక్కయ్య, గడ్డల శంకర్, మేకర్తి శ్రీనివాస్, గుర్రాల వెంకటేశ్వర్లు, మిట్ట పోశన్న, మరిశెట్టి రమేశ్, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న గురుకులాల కార్యదర్శి ఆయేషా మస్రత్ ఖానం

జైనూర్ ఆగస్టు 10: విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యంపైన ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మైనార్టీ గురుకులాల కార్యదర్శి ఆయేషా మస్రత్ ఖానం అన్నారు. జైనూర్ లో నూతనంగా ప్రారంభమైన మైనార్టీ గురుకుల పాఠశాలను ఆమె శనివారం తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన రికార్డు లు పరిశీలించారు. వస తులు, సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న భో జనాన్ని పరిశీలించి, మెనూ అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులు, సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట పాఠశాల ప్రిన్సిపాల్ మల్లీశ్వరి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమిల్, మానవ హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి సయ్యద్ ఖయ్యూం, అఘూనికులు శ్రీకాంత్, తోఫిక్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 10 : శ్రీమద్భగవద్గీత అధ్యయన మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డా. కృష్ణ, డా.సునీల్ కుమార్, డా.సుగునాకర్ రెడ్డి ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించారు, ముందుజాగ్రత్త చర్యగా హోమియో మందులు అందజేశారు. ప్రతి నెలా 4వ ఆదివారం అధ్యయన మండలిలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని పట్టణ, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కండే కృష్ణ తెలిపారు. కౌన్సిలర్ బదావత్ ప్రకాష్ నాయక్, యగ్గన మల్లేశ్, చందూరి ప్రభాకర్, బెక్కం రాజారావు, సంపత్, రాములు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గజానంద్

కాసిపేట, ఆగస్టు 10 : సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాసిపేట మండలం ధర్మారావుపేటకు చెందిన జాదవ్ గజానంద్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ వనస్థలిపురంలోని బాబు జగ్జీవన్ రావు భవన్‌లో జరిగిన సేవాలాల్ సేన మహాసభ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్, త్రిసభ్య కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాదవ్ గజానంద్ నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సేవాలాల్ సేన రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

సీపీ గేట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు

నస్పూర్, ఆగస్టు 10 : కామన్ పోస్టు గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో మంచిర్యాల శ్రీ హర్ష డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని కళాశాల చైర్మన్ పల్లె భూమేశ్ శనివారం తెలిపారు. ఎంకామ్‌లో అల్తాఫ్ 42వ ర్యాంక్, బీఎస్సీ డాటా సైన్స్‌లో సమర్ సీల్ 55వ ర్యాంక్, ప్రణయ్ 89, సాయికిరణ్ 318, శ్రావణి 171 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్ మనోహర్‌రెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అనిత రాకూర్, అధ్యాపకులు సన్మానించి, అభినందించారు.

ఆర్థిక సాయం

దండేపల్లి, ఆగస్టు 10 : దండేపల్లి మండలం రాజుగూడ గ్రామానికి చెందిన మార్నేని భీమయ్య(ఇస్తారి) అనారోగ్యంతో ఇ